సమన్వయంతో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలి

● సీపీ అభిషేక్ మొహంతి

కరీంనగర్ క్రైం, జనవరి 3: ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి పలు శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ అభిషేక్


మాట్లాడుతున్న సీపీ అభిషేక్ మొహంతి

మొహంతి అన్నారు. బుధవారం కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ట్రాఫిక్ సమస్యల నివారణకు మున్సిపాలిటీ, ఆర్‌అండ్‌బీ, ఆర్టీసీ, ట్రాఫిక్ సిగ్నల్ ప్రతినిధులు, స్మార్ట్ సిటీ, వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ బస్టాండ్ ఇన్‌గేట్ వద్ద కార్గో కేంద్రం ఉన్నందున అక్కడ ఉండే రద్దీ వల్ల బస్సులు లోనికి ప్రవేశించడం ఇబ్బందిగా మారిందన్నారు. రోడ్డుపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, కార్గో కేంద్రాన్ని ఇతర చోటుకు మార్చాలని అన్నారు. నగరంలోని ఆర్టీసీ స్టాప్‌ల వలన ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగే కేంద్రాలను గుర్తించి వాటిని వేరే చోటుకు తరలించాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. మున్సిపల్ అధికారులు ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించాలన్నారు.


పాల్గొన్న అధికారులు

పార్కింగ్ స్థలాలు, ఆటో స్టాండ్‌ల గుర్తింపు, కూరగాయలు, పండ్ల మార్కెట్ తరలింపు, జీబ్రా క్రాస్ లైన్స్, సిగ్నల్స్ వద్ద స్టాప్ లైన్స్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవలన్నారు.

సైన్ బోర్డులు, యూటర్న్ వద్ద బ్లింకింగ్ లైట్స్, ఫ్రీ లెఫ్ట్‌ల వద్ద సిమెంట్ బ్లాక్‌లు, కొత్త యూటర్న్‌లు, సీసీ కెమెరాల ఏర్పాటు, మరమ్మతులు, అవసరమైన చోట రోడ్లపై లైటింగ్ ఏర్పాటుపై దృష్టి సారించాల న్నారు. పట్ట ణంలోని పలు ప్రాంతాల్లో దెబ్బతిన్న రోడ్ల కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతు న్నందున వాటిని గుర్తించి మరమ్మతులు చేయాలని ఆర్‌అండ్‌బి అధికారులను కోరారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఈఈ మహేందర్, అడిషనల్ డీసీపీలు రాజు, లక్ష్మీనారాయణ, ఆర్ అండ్‌బీ ఈఈ సాంబశివరావు, ఆర్టీసీ కార్గో ఏఎం సదాశివ్, ట్రాఫిక్ మేనేజర్ రజనీకాంత్, మ్యాట్రిక్స్ (సిగ్నల్ వ్యవస్థ) ప్రతినిధి నాగేశ్వర్‌రావు, ట్రాఫిక్ ఏసీపీ సర్వర్, ట్రాఫిక్ సీఐలు రమేష్, కరీముల్లా ఖాన్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి

కలెక్టర్ పమేలా సత్పతి


హుజూరాబాద్‌లో అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ పమేలా సత్పతి

హుజూరాబాద్, జనవరి 3: ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తుదారులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చూసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం హుజూరాబాద్ పట్టణంలో 14, 24వ వార్డుల్లో ప్రజాపాలన కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలనకు వచ్చే ప్రజలకు కుర్చీలు, మంచినీటి సౌకర్యం, టెంట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ నెల 6వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమం కొనసాగుతుందన్నారు. దరఖాస్తులు రాయలేని వారు ఉంటే సహాయకులను ఏర్పాటు చేయాలన్నారు. వచ్చిన దరఖాస్తులను అధికారులు ఎక్సెల్ ఫార్మాట్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో రాజు, ప్రత్యేకాధికారి పద్మావతి, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తులను ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేస్తాం

అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్


ముంజంపల్లిలో అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్

తిమ్మాపూర్, జనవరి 3: ప్రజాపాలన ద్వారా వస్తున్న దరఖాస్తులను ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేస్తామని అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్) ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. బుధవారం మండలంలోని నల్లగొండలో నిర్వహించిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు చేశారు. ఒక కుటుంబానికి ఒక దరఖాస్తు చొప్పున అర్హత ఉన్న పథకాన్ని రాసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని కౌంటర్లలో దరఖాస్తులు స్వీకరించాలని, ఎక్కడా పొరపాట్లకు తావివ్వొద్దని ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచ్ శోభ, మండల ప్రత్యేక అధికారి జయ శంకర్, తహసీల్దార్ కనకయ్య, ఎంపీవో కిరణ్‌కుమార్, ఎంపీటీసీ పద్మ పాల్గొన్నారు.

ప్రజాపాలన సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

మానకొండూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజాపాలన గ్రామ సదస్సులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సూచించారు. మండలంలోని మద్దికుంట, లక్ష్మీపూర్, లింగాపూర్, ముంజంపల్లి గ్రామాల్లో బుధవారం ప్రజాపాలన గ్రామ సదస్సులు జరిగాయి. ముంజంపల్లిలో జరిగిన సదస్సులో ఆయన పాల్గొని దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదస్సులకు వచ్చే ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజు, ఎంపీడీవో రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

గ్యారెంటీల అమలుకు ప్రజాపాలన

గంగాధరలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర, జనవరి 3: ప్రజల కళ్లలో సంతోషాన్ని చూడటానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలుకు ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. బుధవారం గంగాధర మండలం మధురానగర్, మల్లాపూర్ గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన సదస్సుల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనిఫేస్టోలో ప్రకటించిన విధంగా అరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మహిళల కళ్లలో సంతోషాన్ని చూడడానికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రెండు గ్యారెంటీలను అమలు చేశారన్నారు. మిగిలిన వాటిని విజయవంతంగా అమలు చేయడానికి ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. అవినీతికి తావు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పుల్కం అనురాధనర్సయ్య, సర్పంచ్‌లు వేముల లావణ్య అంజి, శంకరయ్య, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు వేముల అంజి, తహసీల్దార్ రమేష్ బాబు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



గంగాధరలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

రామడుగు: ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని కొరటపల్లిలో ప్రజాపాలన కార్యక్ర మాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు గ్యారెంటీ పథ కాలను తప్పకుండా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ప్రతీవారు ఆయా పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మండలంలోని లక్ష్మీపూర్, మోతె, పందికుంట గ్రామాల్లో సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో 1780 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కలిగేటి కవిత, డీఆర్డీవో శ్రీలతరెడ్డి, ప్రత్యే క అధికారి ప్రియదర్శిని, ఎంపీడీవో భాస్కర్‌రావు పాల్గొన్నారు.

ప్రజల ఆర్థిక చేయూతకు వడ్డీ రేట్ల పెంపు

పోస్టల్ ఎస్పీ శివాజి

భగత్‌నగర్, జనవరి 3: ప్రజలకు ఆర్థిక చేయూతనందించేందుకు తపాల శాఖ వడ్డీ రేట్లను పెంచిందని తపాల శాఖ కరీంనగర్ ఎస్పీ శివాజి అన్నారు. పోస్టల్ శాఖ పెంచిన వడ్డీ రేట్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొత్త వడ్డీ రేట్లు జనవరి నుంచి మార్చి 31 వరకు వర్తిస్తాయన్నారు.


మాట్లాడుతున్న శివాజీ

పెరిగినరేట్ల ప్రకారం సేవింగ్స్ డిపాజిట్‌పై నాలుగు శాతం, సం వత్సరం టైమ్ డిపాజిట్‌పై 6.9 శాతం, రెండు సంవ త్సరాల టైమ్‌డిపాజిట్‌పై 7 శాతం, మూడు సంవత్సరాల టైమ్ డిపాజిట్‌పై 7.1 శాతం, ఐదు సంవత్సరాల టైమ్ డిపా జిట్‌పై 7.5 శాతం, ఐదు సంవత్సరాల రికరింగ్ డిపాజిట్‌పై 6.7 శాతం, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీం పై 8.2 శాతం, నెలవారీ ఆదాయ ఖాతీ పథకం 7.4 శాతం, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్‌పై 7.7 శాతం, పబ్లిక్ ప్రావిడెండ్ ఫండ్ పథకం 7.1 శాతం, సుకన్య సమృద్ధి పథకంపై 8.2 శాతం పెంచిందన్నారు. ఈ కొత్త వడ్డీ రేట్లతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తపాల శాఖ స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తుందన్నారు. మార్చి 31 వరకు ఈ వడ్డీ రేట్లు వర్తిస్తాయన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పూర్తి వివరాల కోసం మీ దగ్గరలోని పోస్టాఫీసుల్లో సంప్రదించాలని కోరారు.

మలుపులు తిరుగుతున్న జమ్మికుంట మున్సిపల్ అవిశ్వాసం

క్యాంపుల్లో బాహాబాహికి దిగిన కౌన్సిలర్లు


జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం

జమ్మికుంట రూరల్, జనవరి 3: జమ్మికుంట మున్సిపాల్టీ అవిశ్వా స రాజకీయం రోజుకో మలుపు తిరుగుతోంది. గత నెల 29న అవి శ్వాస తీర్మానం పెట్టారు. అప్పటి నుంచి అనేక నాటకీయ పరిణామా లు చోటు చేసుకుంటున్నాయి. అవిశ్వాసం నోటీస్ ఇచ్చిన కౌన్సిలర్లు అదే రోజు హైదరాబాద్ క్యాంపునకు తరలి వెళ్లారు. మరుసటి రోజు మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు తన అనుచరులతో హైదరాబాద్‌లో క్యాంపు ఏర్పాటు చేసుకున్నాడు.

పొనగంటి మల్లయ్య క్యాంపు వద్దకు చైర్మన్ వెళ్లగా కొంత ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పొనగంటి మల్లయ్య తమ క్యాంపు ను హైదరాబాద్ శివారులోని మరో చోటుకు మార్చుకున్నారు. ఇంతలో ఓ కౌన్సిలర్ మల్లయ్య క్యాంపు నుంచి బయటకు వచ్చి రాజే శ్వర్‌రావు క్యాంపులో చేరాడు. ఈ క్రమంలో రాజేశ్వర్‌రావు అవిశ్వాసం ప్రవేశ పెట్టిన కౌన్సిలర్లను ఎలాగైనా తనవైపు మళ్లించుకోవాలని బుధవారం మల్లయ్య మద్దతుదారులు బస చేస్తున్న క్యాంపు వద్దకు వెళ్లారు. అక్కడ ఇరు వర్గాల కౌన్సిలర్లు బాహాబాహీకి దిగినట్లు తెలిసింది. ఈ విషయం తెలుసుకున్న ఆ ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు కూడా రంగ ప్రవేశం చేయడంతో ఉద్రిక్త పరి స్థితులు తలెత్తాయి. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఇక్కడ చర్చానీయాంశంగా మారింది. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి హైదరాబాద్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి తమ చైర్మన్ రాజేశ్వర్‌రావును హత్య చేసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఎవరు ఎప్పుడు ఏ క్యాంపులో ఉంటున్నారో తెలియని అనిశ్చితి నెలకొంది.


చేతి వేళ్లకు గాయాలు చూపిస్తున్న చైర్మన్ రాజేశ్వర్‌రావు

మహిళలకు ఉచిత ప్రయాణంతో రోడ్డున పడ్డాం..

● సమస్యలు పరిష్కరించాలి ● భిక్షాటన చేసి నిరసన తెలిపిన ఆటోడ్రైవర్లు

గణేశ్‌నగర్, జనవరి 3: మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణంతో తమ గిరాకీలు తగ్గాయని, రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆటో డ్రైవ ర్లు భిక్షాటన చేసి నిరసన తెలిపారు.

కరీంనగర్ ఆటో కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు రోడ్డుపై భిక్షాటన చేస్తూ బస్టాండ్ నుంచి తెలంగాణ చౌక్ వరకు వెళ్లారు. అక్కడ ఇందిరాగాంధీ విగ్రహానికి పూల దండ వేసి రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిపించాలని కోరారు. కార్యక్రమంలో డీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాస్‌రెడ్డి, ఆటో యూనియన్ నగర అధ్యక్షుడు మద్దెల రాజేందర్, ప్రధాన కార్యదర్శి బండారి నరసింహనాయక్, నాయకులు సంపత్ పటేల్, అంతగిరి సంపత్, గొర్రె రవి, సంపత్, మల్లేశం, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న ఆటో డ్రైవర్లు

కెనరా బ్యాంక్
केनरा बैंक
Canara Bank
Together We Can
కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గుల పోటీ
ఆంధ్రజ్యోతి
ABN
అందమైన ముగ్గులు వేయండి.. ఆనందంగా బహుమతులు అందుకోండి..
రాష్ట్ర స్థాయిలో విజేతలకు రూ.1,50,000/-లకు పైగా బహుమతులు.
మొదటి బహుమతి రూ.6000/-
రెండో బహుమతి రూ.4000/-
మూడో బహుమతి రూ.3000/-
నిబంధనలు: మహిళలు మాత్రమే పాల్గొనాలి. చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి. ముగ్గు, రంగులు ఎవరికి వారే తెచ్చుకోవాలి. ముగ్గు వేయడానికి గరిష్ఠ సమయం 2 గంటలు
పోటీలు జరిగే ప్రదేశాలు
పెద్దపల్లి : స్థలం: వ్యవసాయ మార్కెట్ యార్డ్ వివరాలకు: సెల్: 9985411296 తేది: 06-01-2024, శనివారం రోజున సమయం: ఉదయం: 10 గం॥ల నుండి
జగిత్యాల : స్థలం: జ్యోతి హై స్కూల్, రాంబజార్, పురాణిపేట, జగిత్యాల. వివరాలకు: సెల్: 9393551919, 9985411297 తేది: 07-01-2024, ఆదివారం రోజున సమయం: ఉదయం: 10 గం॥ల నుండి
రాజన్న సిరిసిల్ల : స్థలం: రాజశ్రీ ఫంక్షన్ హాల్, మల్లారం రోడ్, వేములవాడ, రాజన్న సిరిసిల్ల జిల్లా వివరాలకు: సెల్: 7013840728 తేది: 07-01-2024, ఆదివారం రోజున సమయం: ఉదయం: 10 గం॥ల నుండి
కరీంనగర్ : స్పాన్సర్స్:
HARI HARA JEWELLERS
Gold, Silver & Dimond
@ టవర్ టూ గంజ్ రోడ్, కరీంనగర్.
హరిహర జువెల్లర్స్
హెడ్ పోస్టాఫీస్ రోడ్, కరీంనగర్. ఫోన్ : 0878-2260543
స్థలం: వాణినికేతన్ హై స్కూల్, ముకరంపుర, కరీంనగర్
వివరాలకు : సెల్: 9985411174
తేది: 07-01-2024, ఆదివారం రోజున
సమయం: ఉదయం: 10 గం॥ల నుండి
సంతోషాల వసంతం, మీ ముంగిట
1800 1030
Powered By
AIMS INSTITUTES Peenya, Bangalore
PROGRAMMES OFFERED
MBA | MBA In France | PGDM | BBA | BBA (Aviation)
BCOM | MCOM | MFA (Financial Analysis) | DIPLOMA Swiss Professional Diplomas in Hospitality (Culinary / Food & Beverage / Rooms service)
BCA | MCA | BHM
MSW | PUC (PCMB/PCMC/CEBA)
AIMS Institutes: 1st Cross, 1st Stage, Peenya, Bangalore
+91 81500 01994
www.theaims.ac.in/apply
admission@theaims.ac.in
Real Partner
SWARGASEEMA SUKETANA
TS RERA P014000006315
KONDURG @SHADNAGAR (HYDERABAD)
DTCP & RERA APPROVED PLOTS
Ph: 9849012500
CALL US FOR FREE SITE VISIT

బీర్‌పూర్ ఘాట్‌రోడ్డుపై ఇరుక్కుపోయిన బస్సులు

బీర్‌పూర్,జనవరి 3: బీర్‌పూర్ ఘాటు రోడ్డుపై రెండు బస్సులు బుధవారం ఇరుక్కుపోయాయి. జగిత్యాల నుంచి బీర్‌పూర్ వైపు ఓ ప్రైవేట్ బస్ వెళుతుండగా కడెం నుంచి జగిత్యాలకు వెళ్లే పల్లెవెలుగు బస్సు ఎదురుగా వచ్చింది. ఆ ప్రాంతంలో రోడ్డు ఇరుకుగా ఉంది. సీసీ రోడ్డుకు ఇరు పక్కలా బస్సులు దింపుకునేందుకు స్థలం లేక పోవడంతో ఏ బస్సు ఎటు వైపు వెళ్లాలి అనేది అర్థం కాక అర గంట పాటుగా డ్రైవర్లు నానా తంటాలు పడ్డారు. ప్రైవేట్ బస్సు గుట్ట దిగుతుండడం, ఆర్టీసీ బస్సు గుట్ట ఎక్కుతుండగా నిలిచిపోయాయి. ఏ మాత్రం తేడా వచ్చినా బస్సులు లోయలో పడే ప్రమాదం ఉంది. అరగంటపాటు ప్రయత్నించిన తర్వాత బస్సులు వెళ్లాయి. తమ ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని ఉన్నామని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బీ అధికారులు స్పందించి రోడ్డు వెడెల్పు చేయాలని కోరారు.



ఘాట్‌రోడ్డుపై నిలిచిపోయిన బస్సులు

టెట్‌తో సంబంధం లేకుండా పదోన్నతులు కల్పించాలి



సబ్ కలెక్టర్ కార్యాలయ ఏవోకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

మెట్‌పల్లి, జనవరి 3: టెట్‌తో సంబంధం లేకుండా పదోతన్నతులు కల్పించాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక నాయకులు సబ్ కలెక్టర్ కార్యాలయ ఏవోకు బుధవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఐక్యవేదిక కన్వీనర్ తులసి ఆగమయ్య, కోకన్వీనర్లు అంకతి లింగారెడ్డి, జిల్లా యూటీఎఫ్ అధ్యక్షుడు శ్యామ్‌సుందర్, నాయకులు లావుడ్య రాజు, జరుపుల సుధాకర్, వహీద్, విజయభాస్కర్, పులి రమేష్, రవిబాబు, సరిత, ప్రమీల పాల్గొన్నారు.

కోరుట్లలో నమ్మాళ్‌వార్ పరమపదోత్సవం



ప్రత్యేక పూజలు చేస్తున్న అర్చకులు

కోరుట్ల, జనవరి 3: పట్టణంలోని పురాతన వేంకటేశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా నమ్మాళ్‌వార్ పరమ పదోత్సవాన్ని బుధ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితుడు బీర్నంది నర్సింహా చారి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అర్చన అభిషేకాలను నిర్వహించారు. మనిషి మరణించిన తరువాత జరిగే విషయాలను భక్తులకు వివరించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో విక్రం, సిబ్బంది నర్సయ్యతోపాటు అర్చకులు పాల్గొన్నారు.

పల్లె దవాఖానా సేవలను వినియోగించుకోవాలి



పల్లె దవాఖానాను పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

రాయికల్, జనవరి 3: పల్లె దవాఖానాలో సేవలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పి శ్రీధర్ అన్నారు. మండలంలోని కట్కాపూర్ పల్లె దవాఖానాను కేంద్ర నాణ్యత ప్రమాణాల బృందం సభ్యులు ఎస్ శ్రీలక్ష్మి, ప్రేమాస్సు బుధవారం సందర్శించారు. పల్లె దవాఖానాలో అందించే ఆరోగ్య సేవలను పరిశీలించారు. కిశోర బాలికలకు అందించే సేవలు, కుటుంబ నియంత్రణ, పుట్టిన పిల్లలకు అందించే సేవలు, అంటు వ్యాధుల నియంత్రణ, సాధారణ వ్యాధుల నియంత్రణ, సాధారణ వ్యాధుల నియంత్రణ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉప వైద్యాధికారి శ్రీనివాస్, సర్పంచ్ రాజమౌళి, మెడికల్ ఆఫీసర్ కస్తూరి సతీష్, అంజిత్ రెడ్డి, డీపీవో స్వామి, నేషనల్ క్వాలిటీ మేనేజర్ నాగరాజు, హెచ్‌ఈవో శ్రీనివాస్, సూపర్‌వైజర్ శ్రీధర్, సీహెచ్‌వో ప్రమీళ, ఎంఎల్‌హెచ్‌పి శ్రీధర్, రాహుల్, ఝాన్సీ ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, లలిత, విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ఎల్లారెడ్డిపేట, జనవరి 3: ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్‌నగర్ గ్రామ శివారులో పట్టుకున్నామని ఎస్ఐ రమాకాంత్ బుధవారం తెలిపారు. అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నారనే సమాచారంతో స్టేషన్ హౌస్ అధికారులు రవీందర్‌రెడ్డి, సత్యనారాయణ హరిదాస్‌నగర్ గ్రామ శివారులోని వాహన తనిఖీలు నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసునకు తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను వారు పట్టుకున్నారని తెలిపారు .ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించి సీజ్ చేసి వాహన డ్రైవర్లు గడ్డం భార్గవ్, పులి కిషన్, కూడలి అశోక్‌తో పాటు యజమానులపై కేసు నమోదు చేశామని చెప్పారు. అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రమాకాంత్ హెచ్చరించారు.

HISTORICAL BLOCKBUSTER నేడే చూడండి



DEVIL THE BRITISH SECRET AGENT

సుదర్శన్ 35 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
తారకరామ 70 - కాచిగూడ 11.15,2.15,6.00,9.00
పద్మావతి కాంప్లెక్స్ ఏ/సి - కాచిగూడ 2.45,6.15
లక్ష్మీకళ - మూసాపేట్ 7.30,11.20,2.50,6.20,9.40
GLOBAL CINEMAS LLP RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



SPACE VISION NARASIMHA REDDY PRESENTS LIGHTHOUSE criminals can't Escape

సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 6.00pm
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.30PM
LIGHT HOUSE CINE MAGIC 9989776611

SUPER HIT నేడే చూడండి



Bubblegum

శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00
పద్మావతి కాంప్లెక్స్ ఏ/సి - కాచిగూడ
స్వప్న 70 - కాటేదాన్ 2.15PM
GLOBAL CINEMAS LLP RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



SKML MOTION PICTURES (GANESH) BHARI 9296509333

నేడే చూడండి



సర్కారు నౌకరి

RE-RELEASE BLOCKBUSTER
RE-RELEASING IN THEATRES



వెంకీ 4K
Re-Release By SRI MATHA CREATIONS - 7013423349
శుక్రవారం నుండి
సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
SRIMATHA CREATIONS RELEASE 7013423349

విజయవంతమైన 5వ వారం



SUPER HIT ANIMAL
HINDI VERSION

విజయవంతమైన 4వ వారం



BLOCK BUSTER hi NANNA

దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మైత్రి 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.30,9.30

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

పెగడపల్లి, జనవరి 3: మండలంలోని బతికెపల్లి గ్రామానికి చెందిన క్యాస సంజీవ్ (37) అనే వ్యక్తి మంగళవారం రాత్రి గ్రామశివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సంజీవ్ గ్రామం నుంచి జగిత్యాల వెళ్తుండగా బతికెపల్లి శివారులో ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడిపోయాడు. దీంతో తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి బావమరిది మల్లయ్య ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సీహెచ్ సతీష్ తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

పెద్దపల్లి రూరల్, జనవరి 3: చదువుకొమ్మని తల్లిదండ్రులు మందలించారని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి మండలంలోని గౌరెడ్డిపేట గ్రామానికి చెందిన పాపినేని శివమణి(19) ఇంటర్ చదువుతున్నాడు. మంచిగా చదువుకోవాలని తల్లిదండ్రులు మందలించడంతో మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో శివమణి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దపల్లి ఎస్ఐ మహేందర్ తెలిపారు.

బొట్లవనపర్తిలో ఒకరి హత్య

ధర్మారం, జనవరి 3: మండలంలోని బొట్లవనపర్తి గ్రామానికి చెందిన వాలుక మల్లేష్(45)అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. పెద్దపల్లి సీఐ అనిల్ కుమార్ కథనం ప్రకారం.. బొట్లవనపర్తి గ్రామానికి చెందిన వాలుక మల్లేష్ మంగళవారం తెల్లవారుజాము 2గంటల సమయంలో బయటకు వెళ్లాడు. అతని ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు గాలించారు. బుధవారం ఉదయం గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో మల్లేష్ మృతదేహం పడి ఉంది. మృతదేహాన్ని బయటకు తీసి చూడగా అతని గొంతు, కడుపు భాగంలో పదునైన ఆయుధంతో కోసి చంపినట్టుగా ఉంది. మృతునికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. మల్లేష్ ప్రతి రోజు పెద్దపల్లిలో భవన నిర్మాణ పనికి వెళ్తుంటాడు. తన భర్తను అదే గ్రామానికి చెందిన అకారి అంజయ్య హత్య చేసినట్టు అనుమానంగా ఉందని భార్య రజిత పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ అనిల్‌కుమార్ తెలిపారు. సంఘటన స్థలాన్ని సీఐ పరిశీలించారు. ఆయన వెంట ధర్మారం ఎస్సై సత్యనారాయణ ఉన్నారు.

హాస్టల్ విద్యార్థులపై దాడి : నిందితుల రిమాండ్

కరీంనగర్ క్రైం, జనవరి 3: కరీంనగర్‌లోని రాంనగర్ ఎస్సీ హాస్టల్ విద్యార్థులను కర్రలు, రాళ్లతో కొట్టిన నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని రెండో టౌన్ పోలీసులు తెలిపారు. డిసెంబరు 31న రాంనగర్ హాస్టల్ వద్ద జరిగిన గొడవను దృష్టిలో పెట్టుకుని మంగళవారం రాత్రి 11:30 గంటలకు రాంనగర్‌కు చెందిన సాయిరాం, నాగరాజు, అరుణ్, సిద్ధార్థ, మధు, రవిప్రసాద్, శ్రీధర్, ఈశ్వర్, పవన్‌లు రాంనగర్ ఎస్సీ హాస్టల్‌లోకి అక్రమంగా ప్రవేశించి విద్యార్థులు వేల్పుల మధు, మరికొంత మంది విద్యార్థులను కర్రలు, రాళ్లతో కొట్టారు. ఇదే సమయంలో వాచ్‌మన్ అడ్డురాగా అతడి తలపై కర్రలతో కొట్టారు. ఈ మేరకు బాధితుడు వేల్పుల మధు ఫిర్యాదుతో 9 మంది నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించామని పోలీసులు తెలిపారు.

ఇడ్లీ బండిని ఢీకొట్టిన లారీ

● పలువురికి స్వల్ప గాయాలు ● తప్పిన ప్రమాదం



ఇడ్లీ బండికి ఢీకొట్టి బోల్తాపడిన లారీ

సిరిసిల్ల క్రైం, జనవరి 3: సిరిసిల్ల-కరీంనగర్ ప్రధాన రహదారిలో రగుడు ఎల్లమ్మ ఆలయం వద్ద బుధవారం ఉదయం అతివేగంగా వచ్చిన ఓ లారీ అదుపుతప్పి ఇడ్లీ బండిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇడ్లీ బండి ఎగిరిపడడంతో సామగ్రి చెల్లాచెదురైంది. అప్పటికే ప్రమాదాన్ని గుర్తించిన చిరువ్యాపారితో సహా అక్కడ టిఫిన్ చేస్తున్న వారంతా పరుగెత్తారు. అయినప్పటికీ పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. ఇడ్లీ బండికి ఢీకొట్టిన లారీ రోడ్డుపై పల్టీలు కొట్టింది. లారీ నుజ్జునుజ్జయ్యింది. గాయాలపాలైన క్షతగాత్రులను చికిత్స కోసం జిల్లా ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిరిసిల్ల టౌన్ సీఐ ఉపేందర్ తెలిపారు.

7న ఉమ్మడి జిల్లా సీనియర్ ఖో-ఖో జట్ల ఎంపిక పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 3: జిల్లా ఖో-ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సీనియర్ మహిళలు, పురుషుల ఖో-ఖో జట్ల ఎంపిక పోటీలను ఈ నెల 7న నిర్వహించనున్నారు. కరీంనగర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్టేడియంలో ఉదయం 10 గంటల నుంచి ఈ ఎంపిక పోటీలను నిర్వహించనున్నామని జిల్లా ఖో-ఖో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నటరాజ్ రవి, వై మహేందర్‌రావులు తెలిపారు. ప్రతిభచాటే క్రీడాకారులను ఈనెల చివరి వారంలో నల్గొండ జిల్లా భువనగిరిలో జరగనున్న రాష్ట్రస్థాయి సీనియర్స్ ఖో-ఖో పోటీల్లో పాల్గొనే ఉమ్మడి జిల్లా జట్లకు ఎంపిక చేయనున్నామని వారు పేర్కొన్నారు. కరీంనగర్, సిరిసిల్ల, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల క్రీడాకారులు పోటీల్లో పాల్గొనుటకు అర్హులని పేర్కొన్నారు. క్రీడాకారులు ఆధార్‌కార్డు జిరాక్స్‌తో ఉదయం 10 గంటలకు అంబేదక్కర్ స్టేడియంలో రిపోర్టు చేయాలని వారు సూచించారు.

అయోధ్య రామాలయం పేరిట డబ్బుల వసూళ్లు

● పోలీసులకు అప్పగించిన స్థానికులు

● రామాలయం పేరు చెపితే డబ్బులు ఇవ్వకండి : పోలీసులు

హుజూరాబాద్, జనవరి 3: హుజూరాబాద్ పట్టణంలోని సూపర్‌బజార్ రోడ్‌లో కొందరు అర్చకులుగా చెప్పి అయోధ్య రామాలయం పేరిట ఇంటింటికీ తిరుగుతూ డబ్బులు వసూలు చేస్తుండగా స్థానికులు బుధవారం అడ్డుకున్నారు. ఈ విషయాన్ని స్థానికులు బీజేపీ నాయకుల దృష్టికి తీసుకెళ్లగా, హుటాహుటిన వారి వద్దకు బీజేపీ పట్టణాధ్యక్షుడు గంగిశెట్టి రాజు వచ్చి వారిని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఐదుగురు అర్చకులుగా చెప్పుకుంటున్నారని గుర్తించారు. ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించడంతో వారు వచ్చి అదుపులోకి తీసుకున్నారు. రామాలయం పేరు మీద డబ్బులు వసూళ్లు చేయవద్దని హెచ్చరించారు. ఈ సందర్భంగా గంగిశెట్టి రాజు మాట్లాడుతూ అయోధ్య రామాలయం పేరు మీద ఎవరైనా డబ్బులు అడిగితే రూపాయి కూడా ఇవ్వవద్దన్నారు.

రజనీశ్రీ రాష్ట్రస్థాయి సాహిత్య పురస్కారానికి నవలల ఆహ్వానం

కరీంనగర్ కల్చరల్, జనవరి 3: జాతీయ సాహిత్య పరిషత్ ద్వారా అందించే నటుడు, కవి, నాటక రచయిత, నాట్యాచార్యుడు రజనీశ్రీ రాష్ట్రస్థాయి సాహిత్య పురస్కారానికి నవలలను ఆహ్వానిస్తున్నట్లు పురస్కార కమిటీ కన్వీనర్, పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్‌లాల్, జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు గాజుల రవీందర్, నంది శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. పురస్కారం కింద ప్రశంసాపత్రం, 10,116 రూపాయల నగదు అందిస్తామని పేర్కొన్నారు. సొంతగా రచించిన నవలలు మాత్రమే పంపాలని, అనువాద నవలలు పోటీకి స్వీకరించబడవని తెలిపారు. జనవరి 1, 2014 నుంచి డిసెంబరు 31, 2023 లోపు ముద్రించిన నవలలను ప్రతీ టైటిల్స్ నాలుగు ప్రతులను పంపాలని కోరారు. ఫిబ్రవరి 10వ తేదీ లోపు గాజుల రవీందర్, ఇంటి నెంబరు 8-3-255/1, రామచంద్రాపూర్‌కాలనీ, రోడ్ నెం. 12, భగత్‌నగర్, కరీంనగర్-505001 చిరునామాకు నవలలను పంపాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9848255525 లేదా 9490401861 నంబర్లలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

మల్లన్న జాతరకు పోటెత్తిన భక్తజనం

● స్వామివారికి బోనాలు సమర్పించిన భక్తులు



ఆలయం చుట్టూ బోనాలతో ప్రదక్షిణలు చేస్తున్న భక్తులు

గొల్లపల్లి, జనవరి 3: గొల్లపల్లి మండలం మల్లన్నపేటలో జరుగుతున్న మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు భక్తుల కొంగు బంగారంగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులతో బుధవారం జాతర పోటెత్తింది. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా బెల్లం పానకంతో వండిన బోనాలను భక్తులు నెత్తిన ఎత్తుకుని ఒగ్గు పూజారుల ఢమరుక నాదాల నడుమ ఆలయం చుట్టూ బోనాలతో ప్రదక్షిణలు చేశారు. శివసత్తుల పూనకాలు, భక్తుల మల్లన్న నామస్మరణలతో ఆలయ పరిసర ప్రదేశాలు మార్మోగాయి. మల్లన్న స్వామికి బోనాలు సమర్పించి తమ ఇష్టదైవానికి ప్రీతిపాత్రమైన పసుపు బెల్లం, బంతి పూలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గర్భగుడి ఎదుట భక్తులు క్యూలైన్‌లో బారులు తీరి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కొందరు భక్తులు తమ పిల్లలకు పుట్టు వెంట్రుకలు తీయించగా, మరికొందరు భక్తులు మల్లన్న స్వామికి ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో పట్నాలు వేయించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు తమ కుల దైవానికి నిలువెత్తు నల్ల బంగారం (బెల్లం) తులాభారం వేయించి భక్తులకు పంచిపెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మౌలిక వసతులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సిద్ధంకి నర్సయ్య, ఉప సర్పంచ్ బేర కిశోర్, ఎంపీటీసీ గోస్కుల రాజన్న, సిద్ధంకి మల్లయ్య పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు

కోల్‌సిటీ, జనవరి 3: మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఇద్దరికి బుధవారం గోదావరిఖని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు రెండవ అదనపు న్యాయమూర్తి దుర్గం వెంకటేష్ ఐదు రోజుల జైలు శిక్ష విధించినట్టు రామగుండం ట్రాఫిక్ సీఐ టీ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఇటీవల నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో ఇద్దరు మద్యం సేవించి పట్టుబడ్డారని, వారిని కోర్టులో ప్రవేశపెట్టగా ఐదు రోజుల జైలుశిక్ష విధించారని చెప్పారు.

రూ.6,750 పలికిన పత్తి ధర

జమ్మికుంట, జనవరి 3: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర రూ.6,750 పలికింది. బుధవారం మార్కెట్ యార్డుకు 76మంది రైతులు 682 క్వింటాళ్ల విడిపత్తి, నలుగురు రైతులు 13క్వింటాళ్ల గోనె సంచుల్లో విక్రయానికి తీసుకువచ్చారు.

ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలం పాట ద్వారా గరిష్ఠ ధర రూ.6750, కనిష్ఠ ధర రూ.5,400 చెల్లించి పత్తి కొనుగోళ్లు చేపట్టారు.

పురుగు మందు తాగిన యువకుడు చికిత్స పొందుతూ మృతి

కాల్వశ్రీరాంపూర్, జనవరి 3: అనారోగ్యంతో బాధపడుతూ పురుగుల మందు తాగిన ఓ యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు చెప్పిన వివరాల ప్రకారం.. కాల్వశ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన కన్నూరి రామకృష్ణ(22) గత కొన్ని రోజులుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. దీంతో రామకృష్ణ జీవితంపై విరక్తి చెంది గురువారం ఇంట్లో పురుగుల మందు తాగాడు.

గమనించిన కుటుంబ సభ్యులు రామకృష్ణను కరీంనగర్‌కు తరలించగా ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. రామకృష్ణ తల్లిదండ్రులు విజయ్, లలితల ఏకైక కుమారుడు ఆత్మహత్య చేసుకోవడంతో వారి రోదనలు మిన్నంటాయి. రామకృష్ణ తండ్రి విజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

వైన్స్‌షాప్‌లో చోరీ కేసులో నిందితుల పట్టివేత

● ఆటో, రూ.98వేలు స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై

రామగిరి, జనవరి 3: మండలంలోని లద్నాపూర్ గ్రామంలోని మహాలక్ష్మి వైన్స్ షాప్‌లో చోరీకి పాల్పడిన నిందితులను పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు బుధవారం రామగిరి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ సతీష్ ఆధ్వర్యంలో ఎస్ఐ రవీప్రసాద్ వివరాలను వెల్లడించారు. మండలంలోని లద్నాపూర్ వద్ద గల వైన్స్ షాప్‌లో మంగళవారం రాత్రి పెద్దపల్లికి చెందిన వ్యాపారి సయ్యద్ షఫీ ఉద్దీన్, మరో బాలుడు అర్ధరాత్రి షటర్ తాళం పగలగొట్టి లోపలికి చొరబడ్డారు. క్యాష్ కౌంటర్‌లో గల రూ.98 వేలు ఎత్తుకెళ్లారు. బుధవారం వైన్స్ యాజమాని ఫిర్యాదు మేరకు నిందితుల కోసం ప్రత్యేక టీంలు గాలింపు చేపట్టారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించి నిందితులు ఉపయోగించిన ఆటో గుర్తించారు. సదరు నిందితులు తిరిగి మంథని వైపు వెళ్తున్నారనే సమాచారం మేరకు పోలీసులు పన్నూరు క్రాస్‌రోడ్‌లో వాహన తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా ఉన్న నిందితులను పట్టుకొని విచారించడంతో నేరం అంగీకరించినట్లు ఎస్ఐ తెలిపారు. వారి వద్ద రూ.98 వేల నగదుతోపాటు ఆటోను స్వాధీనం చేసుకుని వారిద్దరినీ రిమాండ్ తరలించినట్లు పేర్కొన్నారు. చోరీ కేసును ఛేదించిన ఎస్ఐ రవీప్రసాద్, పోలీసులను మంథని సీఐ సతీష్ అభినందించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులతో పీఈటీ

మానకొండూర్, జనవరి 3 : మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామంలో గల కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ఎనిమిదో తరగతి చదువుతున్న రమాదేవి అనే విద్యార్థిని రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైంది. కరీంనగర్ రూరల్ మండలంలోని నగునూర్ క్రీడా ప్రాంగణంలో బుధవారం జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడా ఎంపిక పోటీలు జరిగాయి. నాలుగు జిల్లాల నుంచి పలువురు క్రీడాకారులు హాజరు కాగా ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనభ కనబరిచిన రమాదేవి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ నెల 6,7,8 తేదీలలో నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలల్లో పాల్గొననుంది. రమాదేవి ఎంపిక పట్ల పాఠశాల ప్రత్యేక అధికారి స్వప్న, వ్యాయామ ఉపాధ్యాయురాలు కోమలత, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

వెల్గటూర్‌లో...

వెల్గటూర్: రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ హ్యాండ్ బాల్ పోటీలకు చెగ్యాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు పీఈటీ అశోక్ తెలిపారు. గుల్లకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్ 17 బాల, బాలికల విభాగంలో చెగ్యాం పాఠశాల విద్యార్థులు రాంచరణ్, వైష్ణవి, రిషిత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొననున్నట్లు తెలిపారు. కాగా విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంతో ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్, ఎస్ఎంసీ చైర్మన్ రాజయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

రాజన్న సేవలో ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

వేములవాడ, జనవరి 3: వేములవాడ రాజరాజేశ్వరస్వామి వారిని ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ బుధవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఆశీర్వచనం గావించారు. ఆలయ ప్రొటోకాల్ సూపరింటెండెంట్ సిరిగిరి శ్రీరాములు స్వామి వారి ప్రసాదం అందజేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాజన్న ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. వేములవాడ రాజన్నను దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.



ఎమ్మెల్సీకి ప్రసాదం అందజేస్తున్న సూపరింటెండెంట్ శ్రీరాములు

ఎస్‌యూ డిగ్రీ పరీక్షల్లో 1,931 మంది గైర్హాజరు

గణేశ్‌నగర్, జనవరి 3: శాతవాహన యూనివర్సిటీ పరిధిలో జరుగుతున్న డిగ్రీ మొదటి, మూడో సెమిస్టర్ పరీక్షల్లో బుధవారం 1,931 మంది గైర్హాజరైనట్లు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎన్‌వీ శ్రీరంగ ప్రసాద్ తెలిపారు. మొదటి సెమిస్టర్ పరీక్షలకు 13,526 మంది విద్యార్థులు హాజరు కాగా 1397 మంది గైర్హాజరయ్యారన్నారు. మూడో సెమిస్టర్ పరీక్షలకు 12,803 మంది హాజరు కాగా 534 మంది గైర్హాజరైనట్లు పేర్కొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

గంగాధర, జనవరి 3: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పుల్ల అభిలాష్ తెలిపారు. నాగిరెడ్డిపూర్ వాగునుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేశామని తెలిపారు. మండలంలో అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

రాత్రికి రాత్రే ఆలయానికి అడ్డుగా గోడ నిర్మాణం

● పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



మెట్‌పల్లిలోని త్రిశక్తి ఆలయానికి అడ్డుగా నిర్మించిన గోడ

మెట్‌పల్లి, జనవరి 3: పట్టణంలోని త్రిశక్తి ఆలయం ముఖద్వారానికి అడ్డుగా గుర్తు తెలియని వ్యక్తులు రాత్రికి రాత్రే గోడ నిర్మాణం చేశారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ సమీపంలోని త్రిశక్తి ఆలయం తూర్పు దిక్కున ఉన్న గేటుకు అడ్డుగా గుర్తు తెలియని వ్యక్తులు రాత్రికి రాత్రే అక్రమంగా గోడ నిర్మాణం చేపట్టారని నిర్వాహకులు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై చిరంజీవి సంఘటన స్థలాన్ని పరిశీలించి ఆలయంలోని అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులు లోపలికి పోవడానికి ముఖద్వారం వద్ద ఏర్పాటు చేసిన గోడను కొంత మేరకు తొలగించారు. ఈ సందర్భంగా ఆలయం చైర్మన్ ద్యావనపల్లి రాజారామ్ మాట్లాడుతూ త్రిశక్తి ఆలయం ముందున్న ఖాళీ స్థలం అన్ని దేవాలయాలకు సంబంధించిందని, ఉదయం ఆలయానికి వచ్చి చూసేసరికి తూర్పు దిక్కున ముఖద్వారానికి అడ్డుగా గోడ నిర్మించి ఉందన్నారు. దీంతో వెంటనే స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్, పోలీసులకు సమాచారం అందించామన్నారు. ఎస్సై సంఘటన స్థలం పరిశీలించి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం నిర్మించిన గోడను తొలగించారు. అక్రమంగా గోడ నిర్మాణం చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు ఆలయం చైర్మన్ తెలిపారు.

ఆవును వధించిన నిందితుల రిమాండ్

● వివరాలు వెల్లడించిన ఏసీపీ జీవన్‌రెడ్డి



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ జీవన్‌రెడ్డి

శంకరపట్నం, జనవరి 3: శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన గాజుల పద్మ ఆవును పశువుల కొట్టంలో నుంచి తీసుకెళ్లి వధించిన నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం కేశవపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ జీవన్‌రెడ్డి విలేకరులకు వివరాలు వెల్లడించారు. మొలంగూర్‌కు చెందిన గాజుల పద్మ ఈ నెల 1న సాయంత్రం ఆవును పశువుల కొట్టంలో కట్టేసి తెల్లవారు జామున చూడగా ఆవు కనిపించడం లేదని పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. హుజూరాబాద్ రూరల్ సీఐ సంతోష్‌కుమార్, ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. మంగళవారం సాయంత్రం ఎండీ ఇజాజ్ బేగ్ అలియాస్ సద్దాం, షేక్ తాజ్, మోరె మనోజ్ అనే ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి విచారించారు. ఈ ముగ్గురు వ్యక్తులు గాజుల పద్మ ఆవును దొంగలించి కోసి మాంసం విక్రయించినట్లు తెలిపారు. మాంసం విక్రయించగా వచ్చిన డబ్బులు రూ.5వేలు, గోవును వధించడానికి వాడిన ఆయుధాలు, ఒక బైక్‌ను వారి వద్ద నుంచి రికవరీ చేసుకున్నట్లు పేర్కొన్నారు. ముగ్గురు నిందితులను మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. జ్యుడీషియల్ రిమాండ్ కోసం హుజూరాబాద్ సబ్‌జైలుకు తరలించారు. గోవధ చట్టరీత్యా నిషేధం ఎవరైనా గోహత్య చేసినా, ట్రాన్స్‌పోర్ట్ చేసినా వారికి సహకరించినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ జీవన్‌రెడ్డి అన్నారు. 12గంటల్లోపు కేసు ఛేధించి నిందితులను అరెస్టు చేసిన హుజూరాబాద్ రూరల్ సీఐ సంతోష్‌కుమార్, ఎస్ఐ లక్ష్మారెడ్డితో పాటు సిబ్బందిని ఏసీపీ జీవన్‌రెడ్డి అభినందించారు.

విద్యుత్ మోటార్ల దొంగలను పట్టుకున్న రైతులు



నిందితులను విచారిస్తున్న పోలీసులు

జగిత్యాల రూరల్, జనవరి 3: మండలంలోని పలు గ్రామాల్లో దొంగల ముఠా వరుసగా విద్యుత్ మోటార్లను చోరీ చేస్తూ రైతులకు కంటిమీద కునుకులేకుండా చేసింది. దీనిపై 20 రోజుల క్రితం జగిత్యాల రూరల్ స్టేషన్‌లో రైతులు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. దొంగలను పట్టుకోవడానికి ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేసినా దొంగల ఆచూకీ దొరకలేదు. దీంతో రైతులు అప్రమత్తమై దొంగలను కనిపెట్టే పనిలో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో బుధవారం జగిత్యాల మండలంలోని మోతె బైపాస్ నల్లగుట్ట శివారులో ఉదయం ఐదు గంటల సమయంలో ఓ రైతు పొలంలో విద్యుత్ మోటార్‌ను ఎత్తుకెళ్తుండగా రైతులు దొంగలను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్, లక్ష్మీపూర్, పొలాస, తిమ్మాపూర్ శివారుల్లో వరుసగా లక్షల విలువ చేసే మోటార్లు ఎత్తుకెళ్లడంతో పంటపొలాలు ఎండిపోయి, రైతులు ఆర్థికంగా నష్టపోయారు. దీంతో రైతులు తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేశారు. ఎట్టకేలకు దొంగల ఆచూకీని కనిపెట్టి పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న జగిత్యాల రూరల్ సీఐ ఆరీఫ్ అలీఖాన్, ఎస్సై సదాకర్ ముగ్గురు విద్యుత్ మోటార్ల దొంగలను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు.

పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు

జగిత్యాల మండలంలోని మోతె బైపాస్ శివారులో ఓ రైతుకు చెందిన పొలంలో విద్యుత్ మోటార్‌ను ఎత్తుకెళ్లడానికి ప్రయత్నిస్తున్న దొంగలను రైతులు పట్టుకొని జగిత్యాల రూరల్ పోలీసులకు అప్పగించారు. వీరిలో బోధన్ ప్రాంతానికి చెందిన ఒకరు, జగిత్యాల జిల్లా కేంద్రంలోని జంబిగద్దె ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులుగా పోలీసులు అనుమానిస్తున్నారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

సిబ్బంది కావలెను

పరమేశ్వరి మోటార్స్ టీవీఎస్ షోరూం, వేములవాడ షోరూంలో పనిచేయుటకు మెకానిక్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, ఆఫీస్ బాయ్, సిస్టం ఆపరేటర్, సర్వీస్ అడ్వైజర్, స్పేర్స్ ఇంచార్జ్ అభ్యర్థుల కావలెను. సంప్ర: ఫోన్ నెం. 94401 34657, 94402 11144

AJK- 148750

WANTED

★ ఒమేగా హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను/పేషంట్‌లను / పిల్లలను చూసుకొనుటకు ఇంటి పని, వంట పని చేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం:20K. ఫోన్:8977639662, 8977639663

AJH-13253

CHANGE OF NAME

★ I, SYED SHAFRUDDIN SHAKEEL S/O. SYED SAIFUDDIN KABEER R/O.H.NO. 1-2-95, SHASAHEB STREET, KARIMNAGAR. HAVE CHANGED MY NAME AS " SYED SHAFIUDDIN SHAKEEL " S/O. SYED SAIFUDDIN KABEER.

AJK-14772

CHANGE OF NAME

★ I, GANDRA BEBI RANI W/O. GANDRA BHASKAR RAO R/O. H.NO. 9-5-197/1/A/2, MARKANDEYA NAGAR, KARIMNAGAR. HAVE CHANGED MY NAME AS "GANDRA BABY RANI" W/O. GANDRA BHASKAR RAO.

AJK-14772

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.

పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

3+2 స్కీం కలదు

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్ : 99854 10640

జగిత్యాల :- సెల్: 99854 11262

మెట్‌పల్లి :- సెల్: 70131 42966

వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063

పెద్దపల్లి :- 95509 00238

సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



సహస్ర కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సైబర్‌టీం సభ్యులు

కరీంనగర్ క్రైం, జనవరి 3: సైబర్ జాగృత దివస్‌లో భాగంగా బుధవారం కరీంనగర్‌లోని సహస్ర జూనియర్ కళాశాలలో సైబర్ నేరాల నివారణకు అవగాహన సదస్సును సైబర్ క్రైం సెల్ పోలీసు అధికారులు నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో ఏ విధంగా సైబర్ మోసాలు, హ్యాకింగ్, ఓటీపీలు చెప్పడం ద్వారా డబ్బులు పోగొట్టుకుంటున్నారనే దానిపై, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే మెస్సేజ్‌ల నుంచి ఏ విధంగా సురక్షితంగా ఉండాలనే దానిపై విద్యార్థులకు సైబర్‌క్రైం టీం పోలీసులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సైబర్‌టీం సీఐ సునీల్, సిబ్బంది వసీం, వెంకటేష్, బ్లూకోల్ట్ సిబ్బంది, కళాశాల చైర్మన్ ఎస్.వెంకటేశం, ప్రిన్సిపాల్ రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడంపై నిషేధాజ్ఞలు పొడిగింపు

కరీంనగర్ క్రైం, జనవరి 3: సాధారణ పౌరులు, ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కమిషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను జనవరి 31వ తేదీ వరకు పొడిగించామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ కమిషనర్ అభిషేక్ మొహంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిషేధాజ్ఞలు ఉల్లఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

● కమిషనరేట్ పరిధిలో డీజే సౌండ్‌ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను జనవరి 31వ తేదీ వరకు పొడిగించామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ కమిషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు.

●కమిషనరేట్ పరిధిలో భద్రత కారణాల దృష్ట్యా పారాగైడర్స్, రిమోట్ కంట్రోల్ డ్రోన్స్, రిమోట్ కంట్రోల్ మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్టుల వినియోగాన్ని నిషేధించామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు జనవరి 31వ తేదీ వరకు అమలుల్లో ఉంటాయని పేర్కొన్నారు. డ్రోన్‌లను ఎవరైనా వినియోగించదలచినట్లయితే పోలీసుల అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు.

●సంబంధిత ఏసీపీల అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించకూడదని, ఈ ఉత్తర్వులు జనవరి 31వ తేదీ వరకు అమలులో ఉంటాయని సీపీ తెలిపారు.

వివాహ రిజిస్ట్రేషన్ చేసుకున్న అడిషనల్ కలెక్టర్

కరీంనగర్ క్రైం, జనవరి 3: జిల్లా అడిషనల్ కలెక్టర్(స్థానిక సంస్థలు) ప్రఫుల్ దేశాయ్-శ్వేత దేశాయ్ దంపతులు బుధవారం కరీంనగర్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో వివాహ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ మేరకు అడిషనల్ కలెక్టర్ దంపతులు కరీంనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి వివాహ రిజిస్ట్రేషన్‌ను నమోదు చేసుకోగా సబ్ రిజిస్ట్రార్ రాజిరెడ్డి అడిషనల్ కలెక్టర్ దంపతులకు వివాహ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను అందజేశారు.



అడిషనల్ కలెక్టర్ దంపతులకు సర్టిఫికెట్ అందజేస్తున్న సబ్ రిజిస్ట్రార్

విధులు సక్రమంగా నిర్వహించాలి

కరీంనగర్ టౌన్, జనవరి 3: విధులను సక్రమంగా నిర్వహించి ప్రజల్లో పేరు తెచ్చుకోవాలని మేయర్ యాదగిరి సునీల్‌రావు ఉద్యోగులకు సూచించారు. బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో కారుణ్య నియామకాల ద్వారా ఎంపికైన అరెపల్లి అన్వేష్, శ్రీనివాస్‌కు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అదనపుకమిషనర్ స్వరూపరాణి, కార్పొరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి, బండారి వేణు పాల్గొన్నారు.

మానసిక ప్రశాంతతకు మెడిటేషన్ ఉత్తమ మార్గం

సుభాష్‌నగర్, జనవరి 3: మానసిక ప్రశాంతత మెడిటేషన్‌తో సాధ్యమవుతుందని బ్రహ్మకుమారి బీకె మనీషా అన్నారు. బుధవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే-ఐజేయూ) బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రతిరోజు మెడిటేషన్ చేయడం వల్ల పని ఒత్తిళ్లను అధిగమించవచ్చన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు తాడూరి కరుణాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బల్మూరి విజయసింహారావు, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

దీపాదాస్ మున్షిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

హుజూరాబాద్, జనవరి 3: హుజూరాబాద్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షిని బుధవారం హైద్రాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పీసీసీ మెంబర్ పత్తి కృష్ణారెడ్డి, గూడురు స్వామిరెడ్డి, మేకల తిరుపతి పుష్పగుచ్ఛం అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని డీఎంకు వినతి

సైదాపూర్, జనవరి 3: హుజూరాబాద్- సర్వాయిపేట బస్సు పునరుద్ధరించి మా ఊరికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని సైదాపూర్ మండలం ఘనపూర్ గ్రామ ప్రజలు హుజూరాబాద్ ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్ అర్పితకు బుధవారం వినతిపత్రం అందజేశారు. గ్రామానికి వచ్చే బస్సును తొమ్మిది నెలలుగా నిలిపివేశారన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు తిప్పారపు భువన చంద్ర, బెల్లం గణేష్, తోడేటి శ్రీధర్, మైలు రాజు, గుంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆవును హతమార్చిన దుండగులను కఠినంగా శిక్షించాలి

శంకరపట్నం, జనవరి 3: శంకరపట్నం మండలం మొలంగూర్‌లో ఆవును హతమార్చిన దుండగులను కఠినంగా శిక్షించాలని బుధవారం స్థానిక బీజేపీ నాయకులు కేశవపట్నంలోని కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పుల్లెల పవన్‌కుమార్, నాయకులు దండు కొంరయ్య, సొల్లు అజయ్‌వర్మ, జంగ జైపాల్, దాసారపు నరేందర్, పెసరి అర్జున్, జానపట్ల రాజిరెడ్డి, శ్రీనివాస్, సారయ్య, గిరిధర్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆవును హతమార్చడం అమానుషం

● బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ ప్రవీణ్‌రావు

శంకరపట్నం, జవవరి 3: ఆవును హతమార్చడం అమానుషమని బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు అన్నారు. బుధవారం శంకరపట్నం మండలంలోని మొలంగూర్‌లో గోవును హత్య చేసిన ప్రాంతాన్ని ప్రవీణ్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా గర్భిణిగా ఉన్న ఆవును అమానుషంగా హతమార్చడాన్ని ఖండించారు.

గోహత్యలపై కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టాలను కూడా లెక్క చేయకుండా దుండగులు గోమాతలను హతమారుస్తు న్నారన్నారు. దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

పేరుకుపోయిన విద్యుత్ బిల్లులు

● వసూళ్లకు అధికారుల ప్రత్యేక కార్యాచరణ

హుజూరాబాద్‌రూరల్,జనవరి3: విద్యుత్ వినియోగం, వ్యయం, బకాయిలపై ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన కోటికి పైగా బకాయిలు పేరుకుపోయాయి. పంచాయతీలు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తున్నా, గతేడాది నుంచి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో బకాయిలు పేరుకపోయాయి. ఇటీవల పెద్దపాపయ్యపల్లి, కందుగుల గ్రామాల్లోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లను కరీంనగర్ ఎస్ఈ గంగాధర్ పరిశీలించి పేరుకపోయిన విద్యుత్ బకాయిలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

శాఖలవారీగా బకాయిలు :

హుజూరాబాద్ మండలంలో 2,420 సర్వీసు కనెక్షన్లు ఉండగా రూ.4 కోట్ల 15 లక్షల 64 వేల 610, ప్రైవేట్ సర్వీసు కనెక్షన్లు 33,507 ఉండగా రూ.2 కోట్ల 23 లక్షల 16 వేల 686, 356 గ్రామపంచాయతీలకు సర్వీస్ కనెక్షన్లు ఉండగా రూ. 58 లక్షల 45 వేల 914.1, 557 ప్రభుత్వ శాఖలకు సం బంధించిన రూ. కోటి 24 లక్షల 62 వేలు, 7,385 వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లకు రూ.44లక్షల 13వేల 607లు ఉన్నాయి. ఎస్సీఎస్టీలకు సంబంధించిన 1,681 విద్యు త్తు కనెక్షన్లకు రూ.51 లక్షల 16 వేల 656లు బకాయిలు పేరుకపోయాయి. పేరుకుపోయిన బిల్లుల వసూళ్లకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని హుజూరాబాద్ రూరల్ ఏఈ మాటూరి వీరాచారి తెలిపారు.

సావిత్రిబాయి ఫూలేకు ఘన నివాళి



సావిత్రిబాయి ఫూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

గణేశ్‌నగర్,జనవరి 3: జిల్లా కేంద్రంలోని రిషి కాన్వెంట్ స్కూల్‌లో బుధవారం సావిత్రి బాయి పూలే చిత్రపటానికి నివా ళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి పటేల్ మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయు రాలు సావిత్రిబాయి పూలే అన్నారు. కార్యక్రమంలో నాయకులు అజయ్ పటేల్, తాళ్లపెల్లి హరి కుమార్‌గౌడ్, వేణుగోపాల్, కాల్వ మధుబాబు, కాల్వ కిషన్, గరిగే కోటేశ్వర్ పాల్గొన్నారు.

●శాతవాహన యూనివర్సిటీ ముందు నిర్వహించిన కార్యక్రమంలో విగ్రహ కమిటీ చైర్మన్ సుతారి లచ్చన్న, దళిత లిబరేషన్ ఫ్రంట్ నాయకులు మార్వాడి సుదర్శన్, దాసరి దశరథం, కొండా రవీందర్, బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర నాయకులు గడప కోటేష్, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా జనరల్ సెక్రెటరీ వంగ వెంకన్న, రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు కడారి, నాగి అశోక్ లింగంపల్లి లక్ష్మీనారా యణ, అస్తాపురం తిరుమల పాల్గొన్నారు.

●బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, బీసీ మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోషిని ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. పిల్లలకు నోట్ బుక్కులు పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గుమ్మడి శ్రీనివాస్, స్కూలు ఉపాధ్యాయురాలు సంధ్య , ఉమా పాల్గొన్నారు.

●జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్, మహిళ అధ్యక్షురాలు గుంటి స్వరూప శ్యామ్, కన్నాంబ, శ్రీనివాస్, బెల్లం నరేందర్, మారుతి,బీసీ సంఘం నాయకులు శ్రీకాంత్, సామంతుల శ్రీకాంత్, శేఖర్, మారుతి పాల్గొన్నారు.

●సుభాష్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఖాజా నజీరుద్దీన్ పాల్గొన్నారు.

●**కరీంనగర్ రూరల్:** తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ నగునూరు కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి సమత సావిత్రిబాయి చిత్రపటానికి పూల మాలవేసి నివాలులు అర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ డి శ్రీహరి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌సుష్మ పాల్గొన్నారు.

●**హుజూరాబాద్:** హుజూరాబాద్‌లో పట్టణంలోని జమ్మికుంట రోడ్‌లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్ర మంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, బండ శ్రీనివాస్, ఖలీద్ హుస్సేన్, బుర్ర కుమార్, ఉప్పు శ్రీనివాస్, తులసి లక్ష్మణ మూర్తి, జలీల్, సమ్మయ్య, నారాయణ, రత్నం, శ్రీధర్, శేఖర్, ప్రభాకర్, సారయ్య, సుమన్ పాల్గొన్నారు.

●**జమ్మికుంట:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

●జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా మహిళ కన్వీనర్ మిడి దొడ్డి స్వప్న ఆధ్వర్యంలో సావిత్రి బాయిపూలే జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ వాసాల రామస్వామి పాల్గొన్నారు.

●**మానకొండూర్:** మండలంలోని పచ్చునూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్.మధుకర్ పాల్గొన్నారు.

●**చొప్పదండి:** సమాజానికి సావిత్రిబాయి పూలే స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తుందని సాంఘిక సంక్షేమశాఖ గురుకుల బాలికల కళాశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ సంబోజి శేఖర్ అన్నారు. పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించారు. రెవెల్లిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయుడు కుమార్ పాల్గొన్నారు.

●**వీణవంక:** ఘన్ముక్ల జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు మీసాల మల్లిక్, రాజశేఖర్, ఏకంబ్రీ శ్వరి, పాపిరెడ్డి, బల్బీర్‌సింగ్, రాజ్‌కుమార్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

'కేసీఆర్ అవినీతిపై విచారణ జరిపించాలి'

గణేశ్‌నగర్, జనవరి3: మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అవినీతిపై విచారణ జరిపించాలని కళ్యాడపు ఆగయ్య డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోనీ తెలంగాణ చౌక్‌లో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి కళ్యాడపు ఆగయ్య ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.రాజేశం, తీగుట్ల రమేష్ కుమార్, ఎర్రోజు హయగ్రీవ చారి, రోడ్డ శ్రీనివాస్, ఇట్ట మల్లేశం, అందే లక్ష్మణ్, వేల్పుల లక్ష్మణ్‌రావు, రజిత, బోగ సీతయ్య, బుర్ర రాంచెంద్రంగౌడ్, డి.నరేందర్ దత్తు, ఎస్.కె. సమీర్,తుంగ బాబురావు, పోతుల రాజేష్, ఎల్.బి.శర్మ, మేకల రాయమల్లు, ఇల్లందుల నర్సయ్య పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

సుభాష్‌నగర్, జనవరి 3: కాకతీయ మహానంది పురస్కారం అందుకున్న పసుల రవికుమార్‌ను టీఎన్‌జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ సన్మానించారు. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ రవికుమార్ ఎక్సైజ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూనే కవి, రచయితగా ఎన్నో అవార్డులు, పురస్కారాలు అందుకున్నాడని తెలిపారు. అనంతరం ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్స్ యూనియన్ నాయకుడు నుగ్గిళ్ళ కిషన్ మాట్లాడుతూ పసుల రవికుమార్ ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లెల సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలులో ఉద్యోగుల పాత్ర కీలకం

సుభాష్‌నగర్, జనవరి 3: ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాల అమలులో ఉద్యోగుల పాత్ర కీలకమని అఖిల భారత ఉద్యోగుల సమాఖ్య ఉపాధ్యక్షుడు, టీఎన్‌జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ అన్నారు. బుదవారం స్థానిక టీఎన్‌జీవో భవన్‌లో సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో అఖిల భారత ఉద్యోగుల సమాఖ్య ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన మారం జగదీశ్వర్‌ను సన్మానించారు. అనంతరం నిర్వహించిన న్యూఇయర్ వేడుకల్లో కేకును కట్ చేశారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి సంగెం లక్ష్మన్‌రావు, అసోసియేట్ అధ్యక్షుడు రాగి శ్రీనివాస్, ఒంటెల రవిందర్‌రెడ్డి, ఒంటెల ప్రసాద్‌రెడ్డి, గంగారపు రమేశ్, రూరల్ అధ్యక్షుడు మారుపాక రాజేశ్‌భరద్వాజ్, ఎలక్షన్స్ కార్యదర్శి నేరెళ్ళ కిషన్, తిమ్మాపూర్ అధ్యక్షుడు పోలు కిషన్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ట్రినిటి విద్యార్థి

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి3: హర్యానా రాష్ట్రంలోని హిస్సార్‌లో జరగనున్న జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు జిల్లా కేంద్రంలోని ట్రినిటి కళాశాల విద్యార్థి పులి రుబిరతన్ ఎంపిక య్యాడు. గత నెల 9, 10, 11 తేదీల్లో మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో విశేష ప్రతిభచాటిన ఆయన జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో రుబిరతన్‌కు పుష్పగుచ్ఛాన్ని అందించి కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అలాగే జాతీయ పోటీలకు ఎంపికైన అతనిని ట్రినిటి సంస్థల వ్యవస్థాపకులు దాసరి మనోహర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ దయాకర్‌రెడ్డి అభినందించారు.

'పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే పోటీ '

కరీంనగర్ టౌన్, జనవరి 3: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ మధ్యే ప్రధాన పోటీ ఉంటుందని, బండి సంజయ్ ఎంపీగా పోటీచేస్తే ఆయన మూడవ స్థానానికే పరిమిత మవుతాడని మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. బుధవారం నగరంలో మీడియా సమావేశంలో మేయర్ మాట్లాడుతూ బీఆర్ఎస్‌పై సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఎంపీగా గెలిచిన తర్వాత పార్లమెంట్ నియోజకవర్గంలో అన్ని మండలాలు సందర్శించని అసమర్థ ఎంపీ సంజయ్ అని ధ్వజమెత్తారు. ఈ మీడియా సమావేశంలో కార్పొరేటర్లు వాల రమణారావు, చాడగొండ బుచ్చిరెడ్డి, యాదయ్య, కంసాల శ్రీనివాస్, జంగిలి సాగర్, అయిలేందర్‌యాదవ్, ఎదుల్ల రాజశేఖర్, బీఆర్ఎస్ నాయకులు ఎడ్ల అశోక్, గందె మహేశ్, వంగల పవన్, కొలిపాక శ్రీనివాస్, నక్క కృష్ణ, ఖరీం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మేయర్ సునీల్‌రావు

ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేస్తాం

కరీంనగర్ అర్బన్, జనవరి 3: ఆరు గ్యారంటీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, దీనిపై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలాగా ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించే ప్రభుత్వం తమది కాదన్నారు. దరఖాస్తుదారుల ఇళ్లల్లోకి అధికారులు వెళ్ళి వారి అర్హతలను పరిశీలించిన తరువాత బ్యాంక్ ఖాతా నెంబర్లను తీసుకుంటారని అన్నారు. ఆరు గ్యారంటీ పథకాలు అమలైతే బీఆర్ఎస్‌కు ఇక భవిష్యత్ లేదన్న బెంగతో బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్‌కు చెందిన మేయర్ మాత్రం అనుకూలంగా మాట్లాడుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు కూడా గడవలేదని, బీఆర్ఎస్ నాయకులకు అంత తొందరెందుకని ఆయన అన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



దరఖాస్తులు స్వీకరిస్తున్న మేయర్ సునీల్‌రావు



వావిలాలలో దరఖాస్తులను అందిస్తున్న వొడితల ప్రణవ్

కరీంనగర్ టౌన్, జనవరి 3: ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు నగరంలో అర్హులైన వారందరికీ ఆరు గ్యారెంటీలు అందించాలని మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. బుధవారం నగరంలోని 27, 36, 53 డివిజన్లలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ స్వయంగా దరఖాస్తులను స్వీకరించడంతో పాటు అవసరమైన వారికి ఖాళీ దరఖాస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు గౌసియా బేగం, గుగ్గిళ్ల జయశ్రీ శ్రీనివాస్, తుల శ్రీదేవి చంద్రమౌళి, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమి, నాయకులు గుగ్గిళ్ళ శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే5,10,32,39,41,52,57 డివిజన్లలో ప్రజాపాలన సభలను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించారు.

దరఖాస్తుదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి : కలెక్టర్

హుజూరాబాద్ రూరల్, జనవరి 3: ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తుదారులకు ఇబ్బందులు రాకుండా అధికారులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం మండలంలోని వెంకట్రావ్‌పల్లె, సిర్సపల్లి గ్రామాల్లో ప్రజాపాలన కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన కేంద్రాలకు వచ్చే దరఖాస్తుదారుల ఇబ్బందులు తలెత్తకుండా టెంట్, మంచినీరు, కుర్చీల వంటి కనీస ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కేంద్రాలకు వచ్చే వయో వృద్ధులకు, వికలాంగులు, మహిళల కొరకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. రేషన్‌కార్డు కొరకు తెల్ల కాగితంపై ఇచ్చే దరఖాస్తుతో పాటు కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న రశీదులను కూడా తీసుకోవాలని సూచించారు. దరఖాస్తును రాయలేని వారి కొరకు సహాయకులను ఏర్పాటు చేయాలన్నారు.

చొప్పదండి: నియోజకవర్గ ప్రజలకు ఎల్లపుడూ అందు బాటులో ఉండి సేవలు అందిస్తానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. బుధవారం మండలంలోని చాకుంట గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆయన మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వెదురుగట్టు గ్రామంలో ప్రజాపాలన సదస్సులో ఆయన పాల్గొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతిగౌడ్, గంగయ్యగౌడ్ పాల్గొన్నారు.

సైదాపూర్: మండలంలోని నాలుగు గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమం చేట్టగా 1,512 దరఖాస్తులు వచ్చాయి. రాయికల్ తండాలో 184, రాంచద్రాపూర్‌లో 423, రాములపల్లిలో 237, సైదాపూర్‌లో 668 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో తహసీల్దార్ మంజుల, ఎంపీడీవో పద్మావతి పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు, లింగాపూర్, కన్నాపూర్, కరీంపేట గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. కొత్తగట్టులో 567, లింగాపూర్‌లో 708, కన్నాపూర్‌లో 803, కరీంపేటలో 472 మొత్తం 2550 దరఖాస్తులను స్వీకరించినట్లు ఎంపీడీవో నల్ల శ్రీవాణి తెలిపారు. కొత్తగట్టులో ప్రజాపాలన కార్యక్రమాన్ని డీఎంహెచ్‌వో లలితాదేవి పరిశీలించారు.



కొండపాకలోదరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

హుజూరాబాద్ రూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను పక్కాగా అమలు చేయాలని హుజూరాబాద్ పీఏసీఎస్ చైర్మన్ కొండాల్‌రెడ్డి కోరారు. బుధవారం మండలంలోని సిర్సపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

ఇల్లందకుంట: మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన ప్రజాపాలనకు 1,010దరఖాస్తులు వచ్చాయి. టేకుర్తిలో 400, వంతడుపులలో 436, వాగొడ్డు రామన్నపల్లెలో 174 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో తీగల శంకర్ తెలిపారు.

జమ్మికుంట రూరల్: ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. బుధవారం జమ్మికుంట మండలం వావిలాల గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. అదేవిధంగా వావిలాల ఖాదీ ప్రతిష్టాన్ సందర్శించి, కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ వరకు ఎవరైనా దరఖాస్తు చేసుకోకుంటే తర్వాత కూడా గ్రామ పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ రజని, సర్పంచ్ శ్రీలత, నాయకులు పుల్లూరి సదానందం, గూడెపు సారంగపాణి పాల్గొన్నారు.

వీణవంక: మండలంలోని లస్మక్కపల్లి, కొండపాక, కిష్టంపేట, కోర్కల్ గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు గ్యారంటీల అమలకు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. నాలుగు గ్రామాల్లో 1,603 దరఖాస్తులు వచ్చినట్టు అధికారు లు తెలిపారు. ఈ కార్యక్రమములో తహశీల్దర్ తిరుమల్ రావు, ఎంపీడీవో శ్రీనివాస్, ఏఓ గణేష్, ఎంపీవో ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రామజన్మభూమి అక్షింతల వితరణ

కరీంనగర్ కల్చరల్, జనవరి 3: అయోధ్య రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు నుంచి వచ్చిన అక్షింతలను బుధవారం కొత్త యాస్వాడలోని భక్తాంజనేయస్వామి దేవాలయంలో పూజించి గడప గడపకు పంచారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు ర్యాకం సుధాకర్, రేగుల సంజీవ్ కుమార్‌తో పాటు వరాల పరశురాం, తోట శ్రీను, కొమ్ము రాములు, గుమ్మడి రాజయ్య, విష్ణు, మునీందర్, చారి తదితరులు పాల్గొన్నారు.

● సైదాపూర్: మండలంలోని గజ్జులపల్లి, వెంకటేశ్వర్లపల్లి, ఎలబోతారం గ్రామాలకు శ్రీరాముడి తలంబ్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నెల్లి శ్రీనివాస్, రాయిశెట్టి చంద్రయ్య, బొడిగ కొమురయ్య పాల్గొన్నారు.

ఆర్టీసీ ఈడీకి శుభాకాంక్షలు తెలిపిన ఉద్యోగులు

భగత్‌నగర్, జనవరి 3: తెలంగాణరాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఈడి సి వినోద్‌కుమార్‌కు ఎస్సీఎస్టీ కరీంనగర్‌రీజినల్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ఎన్ లచ్చిరాం నాయక్, రీజినల్‌కార్యదర్శిదొంత రాజయ్య, ఎం కమల, లలిత, రామనర్సయ్య, ఎల్ దివియానాయక్ పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

కరీంనగర్ టౌన్, జనవరి 3: తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లాశాఖ రూపొందించిన 2024 సంవత్సరం క్యాలెండర్‌ను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు బానోతు కిషన్ నాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రేవెల్లి తిరుపతి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మీసాల మల్లిక్, బలరాం, జిల్లా ఉపాధ్యక్షులు సురేశ్, కోదాని రవీందర్, భూక్యా రంగయ్య నాయక్, రాజన్న సిరిసిల్ల జిల్లా మండలాల అధ్యక్షుడు రాజన్న, శంకర్ తిరుపతి, ఐలయ్య, రమేశ్, స్వరణ్‌సింగ్ పాల్గొన్నారు.

●**కరీంనగర్ కల్చరల్:** భవానీ సాహిత్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు, రచయిత, విశ్రాంత ఉపాధ్యాయుడు వైరాగ్యం ప్రభాకర్ రూపొందించిన 2024 పాకెట్ క్యాలెండర్‌ను బుధవారం పెన్షనర్ భవన్‌లో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ అధ్యక్షుడు మోసం అంజయ్య కార్యదర్శి దామెర మహేంద్రారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కోశాధికారి బి నరేందర్, సంయుక్త కార్య దర్శి పి రామచందర్‌రావు, యూనిట్1 కోశాధికారి రామచంద్రం పాల్గొన్నారు.

అంతర్జాతీయ తెలుగు మహాసభలకు కరీంనగర్ కవులకు ఆహ్వానం

కరీంనగర్ కల్చరల్, జనవరి 3: ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ సారధ్యంలో పరిషత్తు, చైతన్య విద్యాసంస్థలు ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలోని గైట్ కళాశాల ప్రాంగణంలో ఈనెల 5, 6, 7 తేదీల్లో నిర్వహిస్తున్న అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో పాల్గొనేందుకు నిర్వాహకుల నుంచి కరీంనగర్ కవులకు ఆహ్వానం అందింది. ఈ మేరకు భవానీ సాహిత్యవేదిక అధ్యక్షుడు వైరాగ్యం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

పవర్ లిఫ్టర్ సిరిచందనకు అభినందనలు

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 3: హాంకాంగ్‌లో మే నెలలో జరగనున్న ఏషియన్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన జిల్లాకు చెందిన పవర్ లిఫ్టర్ సిరిచందనకు జిల్లా కేంద్రంలోని ద్వారకామయి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ వంశీకృష్ణారావు, అడ్మిని స్ట్రేటర్ రాజమహేందర్‌లు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆమె ఏషియన్ పవర్‌లిఫ్టింగ్ పోటీలకు వెళ్లడానికి తమవంతు ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

కబడ్డీ పోటీలకు వివేకానంద విద్యార్థులు ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 3: గజ్వేల్‌లో ఈ నెల 11 నుంచి జరగనున్న 49వ రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ చాంపియన్ షిప్ 2023-24 పోటీలకు వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు వి.ప్రవీణ్, కె.శివాజీ ఎంపికైనట్లు కళా శాల పీడీ పన్యాల శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. ఈ విద్యార్థులు జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహించనున్నట్లు పేర్కొ న్నారు. విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ వి.ఆగమురావు, ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్, ఏవో బి శ్రవణ్ కుమార్, ఏసీవో సంపత్ కుమార్, బి రామేశ్వర్‌రావు, అధ్యాపక బృందం అభినందించారు.

పీహెచ్‌సీని సందర్శించిన డీఎంహెచ్‌వో

శంకరపట్నం, జనవరి 3: శంకరపట్నం మండలం లోని కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహె చ్‌వో లలితాదేవి బుధవారం సందర్శించారు. ఈ సంద ర్భంగా వివిధ రికార్డులు, లాబరేటరీ, ఫార్మసీ రూమ్‌ను పరిశీలించారు. సిబ్బందిని వివరాలు అడిగారు.

ఎల్ఎండీ సీఐగా స్వామి

కరీంనగర్ క్రైం, జనవరి 3: కరీంనగర్ ట్రాన్స్‌కో విజిలెన్స్ సీఐగా పనిచేస్తున్న కె. స్వామిని ఎల్ఎండీ సీఐగా బదిలీ చేస్తూ ఐజీ కార్యాలయం నుంచి బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఎల్ఎండీ సీఐగా పనిచేసి ఇటీవల బదిలీ అయిన ఇంద్రసేనారెడ్డి స్థానంలో సీఐ కె. స్వామిని నియమించారు.

వీణవంక ఎస్సైగా వంశీకృష్ణ

వీణవంక జనవరి 3: ఎస్సైగా వంశీకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎస్సైగా పనిచేసిన అసీఫ్ వీఆర్‌కు బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యత లు స్వీకరించిన ఎస్సైని సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి సన్మా నించారు. కార్యక్రమంలో నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, అడిగొప్పుల సత్యనాయరణ, దాసారపు ప్రబాకర్, కాసర్ల సుధాకర్, గిరిబాబు, సమ్మయ్య ఉన్నారు.

● సంక్షిప్త సమాచారం..

● హుజూరాబాద్: హుజూరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్న బండి రాజశేఖర్‌ను తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియే షన్ జిల్లా అధ్యక్షుడిగా బుధవారం ఎన్నికయ్యారు. రాజశేఖర్ ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. జూనియర్ కళాశాల అధ్యాపకుల బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

●గన్నేరువరం, జనవరి 3, మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామ యువకులకు మైలారం గ్రామానికి చెందిన ముత్యాల జగన్‌రెడ్డి తన ఎంజేఆర్ ఫౌండేషన్ ద్వారా బుధవారం క్రికెట్ కిట్‌ను అందజేశారు.

- గన్నేరువరం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు డీఎంహెచ్‌వో లలితా దేవి, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు మెడికల్ అండ్ హెల్త్ డీపీవో రవీందర్ బుధవారం స్థలాన్ని పరిశీలించారు.

● గంగాధర: మున్నూరు కాపులు రాజకీయంగా ప్రగతి సాధించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య అన్నారు. బుధవారం ఆయన గంగాధరలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 4న వేములవాడలో నిత్యాన్నదాన సత్రం వార్షికోత్సవానికి అధిక సంఖ్యలో మున్నూరుకాపులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

● చొప్పదండి: చొప్పదండిలో శ్రీవేంకటేశ్వర మణి కంఠ ఆలయ అభివృద్ధి కోసం చల్ల లత మల్లేశం దంప తులు 51,1116 రూపాయల విరాళం అందజేశారు.

● మానకొండూర్ : మండలంలోని చెంజర్ల మాజీ సర్పంచు పడాల శంకరయ్య బుధవారం బీఆర్ఎస్ క్రియాశీలక సభ్యత్వానికి రాజీనామా చేశారు.